# CARRER GUIDANCE - GROUP 1 COACHING INAUGRATION (2022 - 2023)

## క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉద్యోగసాధన

**ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ బాలభాస్కర్**

**దిశ, చార్మినార్ :** ఉన్నత ఉద్యోగం పొందాలన్నా, ఉన్నత స్థానం అందుకోవాలన్నా క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయటమొక్కటే మార్గమని' ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాలభాస్కర్ అన్నారు. బుధవారం సిటీ కళాశాలలో బీసీ స్టడీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌లో గ్రూప్1 ఉచిత శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలభాస్కర్ మాట్లాడుతూ.. రాతపరీక్షలో మెరిట్ అభ్యర్థుల ఉచిత శిక్షణ కోసం స్టడీ సెంటర్‌ను తొలిసారిగా ఒక ప్రభుత్వ కాలేజీలో ఏర్పాటు చేయటం, అందుకు తమ కాలేజీని ఎంపిక చేయటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు తమ కాలేజీ విద్యార్థులను సిద్ధం చేయటం కోసం కాలేజీలో స్టడీ సెంటరు ఏర్పాటు చేయవలసిందిగా డిసెంబరులోనే బీసీ స్టడీ సర్కిల్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా మాట్లాడుతూ..ప్రణాళికాబద్ధంగా చదివితే దేనినైనా సాధించవచ్చని, విజేతలైన వారు భిన్నమైన పనులు చేయటం వలన కాక, ఇతరుల కంటే భిన్నంగా పనులు చేయటం వల్లనే విజయం సాధిస్తారన్నారు. రవిశంకర్, అభినవ్‌లు కాలేజీ చూపిస్తున్న చొరవను అభినందిస్తూ, ప్రభుత్వం కల్పిస్తున్న శిక్షణకు క్రమం తప్పకుండా హాజరై అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో సిటీ కాలేజీ కెరీర్ గైడెన్స్ విభాగం కన్వీనర్ డా.పద్మ, అనురాధ, డా.నీరజ, డా.వరప్రసాద్, డా.శ్రీనివాస్, డా.కోయి కోటేశ్వరరావు, డా.కృష్ణవేణి, డా.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిన్సిపాల్ బాలభాస్కర్

## సిటీ కాలేజీలో స్టడీ సెంటర్ ప్రారంభం

చార్మినార్, జూన్ 1 : క్రమశిక్షణ, పట్టుదలనే.. ఉన్నత స్థానంలో నిలుపుతుందని సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ తెలిపారు. బుధవారం సిటీ కాలేజీలో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ విప్లవ్ దత్ శుక్లా, రవిశంకర్, అభినవ్, పద్మ, అనురాధ, నీరజా, వరప్రసాద్, శ్రీనివాస్, కోయి కోటేశ్వర్‌రావు, కృష్ణవేణి, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్ బాలభాస్కర్

## ఉన్నత లక్ష్యానికి కృషి, పట్టుదల ఒక్కటే మార్గం

### సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. బాలభాస్కర్

**చార్మినార్ జూన్ 1 (ఆంధ్రజ్యోతి):** ఉన్నత లక్ష్యం, మంచి ఉద్యోగం సాధించాలంటే క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఒక్కటే మార్గమని ప్రభుత్వ సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పి. బాలభాస్కర్ అన్నారు. బీసీ స్టడీ సర్కిల్ సిటీ కాలేజీలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 ఉచిత శిక్షణను ప్రారంభించి న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల చేసిన నేపథ్యంలో ప్రభుత్వ కాలేజీలో ఉచిత శిక్షణ స్టడీ సెంటర్ ఏర్పాటు చేయడం, అందుకు సిటీ కాలేజీని ఎంపిక చేయడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పోటీ పరీక్షలకు తమ కాలేజీలో స్టడీ సెంటరు ఏర్పాటు చేయాలని డిసెంబరులోనే బీసీ స్టడీ సర్కిల్‌కి విజ్ఞప్తి చేశామని చెప్పారు. వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన సిటీ కాలేజీ అధ్యాపకులు శిక్షణా కాలంలో సహకారం అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చార్మినార్: గొప్ప ఉద్యోగం.. ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నా క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేయడమే మార్గమని ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్ అన్నారు. కాలేజీలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌లో గ్రూపు-1 ఉచిత శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్షల రూపాయల విలువైన శిక్షణకు ఎంపికైన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ విషయాల్లో నిష్ణాతులైన సిటీ కాలేజీ అధ్యాపకులు శిక్షణ కాలంలో తమవంతు సహకారం అందిస్తారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, ఫ్యాకల్టీలు రవిశంకర్, అభినవ్, సిటీ కాలేజీ కెరీర్ గైడెన్స్ విభాగం కన్వీనర్ డాక్టర్ పద్మ, అనురాధ, డాక్టర్ నీరజ, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



డాక్టర్ బాలభాస్కర్

సాక్షి హైదరాబాద్
Thu, 02 June 2022
https://epaper.sakshi.com/c/68395083

# క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉద్యోగ సాధన



**● సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పి. బాలభాస్కర్**

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

క్రమశిక్షణ, పట్టుదల చదివితే ఎలాంటి ఉద్యోగాన్నైనా సాధించవచ్చని ప్రభుత్వ సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. పి. బాలభాస్కర్ అన్నారు. బుధవారం సిటీ కాలేజీలో ఏర్పాటు చేసిన బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1 ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 అభ్యర్థుల ఉచిత శిక్షణ కోసం స్టడీ సెంటరును తొలిసారిగా ఒక ప్రభుత్వ కాలేజీలో ఏర్పాటు చేయటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ అధ్యాపకుల తర్ఫీదుతో, బీసీ స్టడీ సర్కిల్ నిర్వహించిన పోటీపరీక్షలో యాభైకి పైగా తమ కాలేజీ విద్యార్థులు మెరిట్ సాధించారని, వారికి కూడా ప్రస్తుతం ఇతర అభ్యర్థులతో ఉచిత శిక్షణలో పాల్గొనే అవకాశం లభించిందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదివితే దేనినైనా సాధించవచ్చన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణను ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాలిటీ, హిస్టరీ ఫ్యాకల్టీలు రవిశంకర్, అభినవ్ సూచించారు. సిటీ కాలేజీ కెరీర్ గైడెన్స్ విభాగం కన్వీనర్ డా.పద్మ అనూరాధ సమన్వయంతో సాగిన కార్యక్రమంలో డా.నీరజ, డా.వర ప్రసాద్, డా.శ్రీనివాస్, డా.కోయి కోటేశ్వరరావు, డా.కృష్ణవేణి, డా.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Thu, 02 June 2022
https://epaper.navatelangana.com/c/68394853